# రిటంతు దువానసిరా



ఆ రోజు గోపినేనివారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆడిట్ చెయ్యటానికి బయల్దేరాను.

అసలే నెల రోజుల క్రితం సదరు సంఘం ఫైనల్ ఆడిట్ నిర్వర్తించినట్టు డైరీలో కమిట్ అయిపోయి వుండటంవల్ల ఎట్లా అయినా మరి ప్రొలుమాలకుండా ఆ సంఘం ఆడిట్ వీలయినంత త్వరలో పూర్తిచెయ్యాలనే దృఢ సంకల్పంతో ప్రొద్దుటే పెంద్రాళే వెడితే సంఘాధ్యక్షులు పూర్ణామస్వారం పూర్ణయ్య యింటి దగ్గరే దొరుకుతాడనీ, ఆలస్యమయితే నని మొహం మీద ఏ గ్రామాంతరమో, పొలమో వెడతాడనీ-నేను నన్నే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని యిన్ని క్షీర శర్కరామిశ్రిత విదేశీ కషాయం పుచ్చుకుని, ఖమ్మం బస్సెక్కి నక్కపేటలో దిగి అక్కణ్ణించి లెఫ్ట్‌రైట్ కొట్టి గోపినేనివారిపాలెం వెళ్ళాను.

నా అదృష్టం కొందికి సదరు సంఘం ప్రెసిడెంటు పూర్ణయ్యగారు యింటి దగ్గరే వున్నారు.

నన్ను చూడ్డంతోనే నవ్వు ముఖానికి పొంకుని-ఆహ్వానిస్తూ-టిఫినూ, కాఫీ, సిగరెట్టూ వగైరా సంప్రదాయాలు పాటించారు.

సర్కారు వుద్యోగులపట్ల ఆయనకున్న గౌరవాదరాలకి స్వల్పంగా సంతోషిస్తూ-

"మరి ఆడిటు ఆరంభిద్దాం. పుస్తకాలు బయట పెట్టండి" అన్నాను వారి యింటి ఆవరణలో టేబులు ముందు కుర్చీలో కూచుంటూ.

"ఆ...ఆ! అవశ్యం!" అంటూ లోను లెడ్జర్లు మూడూ, ఒక చిఠా పుస్తకమూ తెచ్చి గొడ్లకి గాట్లో మేత వేసినట్టు టేబులుమీద పడేశారు ప్రెసిడెంటు పూర్ణయ్యగారు.

నేను అలా అలవోకగా ఒక లోన్ లెడ్జరు తెరిచి చూశాను. అందులో ఎక్కడ చూసినా బాకీదార్లు కట్టవలసిన కిస్తీ అసలు జమ పడి వున్నదేగాని వడ్డీ ఎక్కడా రాసిలేదు.

నేను విస్మయపడుతూ "అదేమిటండీ ప్రెసిడెంటు గారూ! అసలు నమూలు చేస్తున్నారేగాని వడ్డీలు నమూలు చెయ్యడం లేదా ఏం కొంపదీసి?" అడిగాను.

"అబ్బే! ఎందుకు నమూలు చెయ్యడం లేదండీ? చేస్తూనే వున్నాము!" అన్నారు ప్రెసిడెంటుగారు.

"మరయితే ఈ లోన్ లెడ్జర్‌లో వ్రాయలేదేం?" అడిగారు.

"ఓహ్! అదా? అదీ-అదినేను తీసేసుకుంటున్నానండీ!" అన్నారు ప్రెసిడెంట్‌గారు.

"అదేమిటి? మీరు తీసేసుకోడమేమిటి?" అదిరి పడుతూ కళ్ళు పెద్దవి చేసుకుని అడిగాను.

"అదంతేనండి! ఈ సంఘం వృద్ధి చెందాలంటే యింటరెస్టు నేను తీసుకోవాలని యింతకి ముందొచ్చిన ఆడిటరుగారు చెప్పేరండి!" అతి వినయంగా జవాబు చెప్పేరు పూర్ణయ్యగారు.

"అదేమిటి? ఇంటరెస్టు మీరు తీసుకోడమేమిటి? వాడెవడో ఆడిటరు చెప్పడమేమిటి? ఇదేదో చిత్రంగా వుందే!" అన్నాను.

"చిత్రమే వుందండి! లోగడ వొచ్చిన ఆడిటరు గారు చెప్పడమే కాదండి, కాయితం మీద కూడా రాసిచ్చేరు" అన్నారు పూర్ణయ్యగారు.

నేను మరింత ఆశ్చర్యపడుతూ "కాయితం మీద కూడా రాసిచ్చేడూ? ఏదీ ఆ కాయితం తీసుకురండి" అన్నాను.

వెంటనే గతించిన సంవత్సరం ఆడిటు రిపోర్టు తీసుకొచ్చి టేబులు మీద పెట్టేరు ప్రెసిడెంటుగారు.

ఉత్కంఠతో నేను రిపోర్టు చివరగల డిఫెక్టు షీట్ చూద్దునుగదా అందులో మూడవ డిఫెక్టుగా "ది ప్రెసిడెంట్ షుడ్ టేక్ ఇంటరెస్ట్ ఫర్ ది డెవలప్‌మెంట్ ఆఫ్ ది సొసైటీ" అని వుంది.

నాకు నవ్వాలో, ఏడవాలో అర్థంకాలేదు. అదంతా నిజంగా ఆ ప్రెసిడెంటుగారు తెలవకనే చేశారంటే యిప్పటికీ నాకు నమ్మబుద్ధవదు.

— నర్సాపేట ఒత్సల




